తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త







నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

గురువారం 4 ఆగస్టు 2022 | 8 పేజీలు


## రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీ దగ్ధం




మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీని బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు.ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీని విమర్శించి బిజెపిలోకి వెళ్లడం కాంగ్రెస్ పార్టీని మోసం చేయడమే నన్నారు. రాబోయే ఉప ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నారు.

# భువనగిరి చేరిన ప్రజా సంగ్రామ యాత్ర

## బస్వాపురం నిర్వాసితులతో రచ్చబండ

**భువనగిరి, ఆగస్టు 03 ప్రభాతవార్త :**



బిజెపి రా ష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్‌కుమార్ చేపట్టిన మూడవ విడత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా బుధవారం భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చేరుకుంది. బుధవారం బస్వపురం గ్రామంలో ప్రజా సంగ్రామ యాత్రకు జిట్ట బాలకృష్ణారెడ్డి ఆద్వర్యంలో బోనాలు, డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసిఆర్ కుటుంబం బాగుపడిందని, పేదల బతుకులు బాగుపడలేదని అన్నారు. యాదగిరిగుట్ట క్షేత్ర నిర్మాణ పనుల్లో నాణ్యతా లోపం, ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టులో పంపులు మునిగిపోవడం కేవలం కేసిఆర్ పనులకు కమీషన్‌లు, కాంట్రాక్టర్ల కోసమే చేపట్టాడని ఆరోపించారు. యాదగిరిగుట్టలో సుమారు 300 కుటుంబాలు ఆటో డ్రైవర్లు ఇబ బ్బందులు పడుతున్నారని, దుకాణ నిర్వపణదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. బస్వపురం రిజర్వాయర్‌కు సంబంధించి ముంపు గ్రామాలైన తిమ్మాపురం, బస్వాపురం, లప్పానాయక్ తండాతో పాటు ముంపు గ్రామాలకు ఎకరానికి రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక ప్రెస్‌మీట్‌లో కేసిఆర్ తెలంగాణలో ఎకరం రూ.15 లక్షలు భూమి ఉంటూ రూ.50 లక్షలు అమ్ముడుపోతుందని తెలిపారని గుర్తు చేస్తూ ఆయన మాట ప్రకారం ముంపు నిర్వాసితులకు ఎకరానికి 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితుల పక్షాన పోరాటం చేస్తామని, వారికి న్యాయం జరిగే వరకు పార్టీ పోరాడుతుందన్నారు. కాళ్వేశ్వం పథకంలో ఎత్తిపోతల పేరుతో సిఎం కేసిఆర్ శంకర్‌దాదా ఎంబిబిఎస్ సినిమాలో ఏ విధంగా ఉంటుందో కెసిఆర్ డూప్ ఇంజనీర్‌గా వ్యవహరించి ప్రజల జీవితాలతో చలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 వేల కోట్లు ఉన్న ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని లక్ష 40 వేల కోట్లకు పెంచి కమీషన్‌ల కోసం కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత ఏ ఒక్కరికీ నూతన రెషన్ కార్డులు, పెన్షన్‌లు, ఇండ్లు ఇవ్వలేదన్నారు. ఉద్యోగులకు కనీస జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని కేంద్ర తరపున భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి 218 కోట్ల 38 లక్షలు ఖర్చు చేసిందని అన్నారు. గతంలో గ్రామ పరిపాలనే ధ్యేయంగా సర్పంచే రారాజు అన్న ముఖ్యమంత్రి గ్రామాలకు ఎన్ని నిధులు ఇచ్చారో బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ బస్వాపురంలో విద్యార్థులతో బండి సంజయ్ ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర నాయకులు జిట్ట బాలకృష్ణరెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్, గూడూరు నారాయణరెడ్డి, రాణి రుద్రమాదేవి, పొత్తంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, కాసం వెంకటేశ్వర్లు, వేముల అశోక్, గొంగిడి మనోహర్‌రెడ్డి, నర్ల నర్సింగ్‌రావు, మాజి మున్సిపల్ చైర్మన్ సుర్విలావణ్య శ్రీనివాస్‌గడౌ, చందా మహేందర్‌గుప్త, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నల్లమాస శేఖర్, బబ్బూరి రవీందర్‌నాద్ గౌడ్, కొండం ఉపెందర్‌గౌడ్, మాయ దశరథ, జనగాం నర్సింహచారి, గూడూరు నరోత్తంరెడ్డి, ముంపు బాధిత భూనిర్వాసితుల కన్వీనర్ వల్దాస్ రాజు కాళబైరవ తదితరులు పాల్గొన్నారు.

## సొంత గ్రామానికి సేవ చేయాలన్న తపన అందరిలో కలగాలి : విద్యాశాఖా మంత్రి సబిత

**బీబీనగర్, ఆగస్టు 3 ప్రభాతవార్త**

తమ గ్రామానికి చదువకున్న పాఠశాలకు సేవ చేయాలన్న తపన అందరిలో కలగాలని, విదేశాల్లో ఉంటున్న భారతీయులు అందరు తమ గ్రామం వైపు చూడాలని విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో జిసిఎన్ఆర్ ట్రస్టు వారిచే నిర్మించిన సమ్మేళిత గ్రంధాలయాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. తొలుత మంత్రి ట్రస్టు ఫౌండర్ అయిన జి.చిన్న నర్సింహారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన అరంతరం గ్రంధాలయాన్ని ప్రారభించారు. ట్రస్టు ద్వారా రూ.45 లక్షల వ్యయంతో గ్రంధాలయాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. మహేందర్‌రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం గ్రంధాలయాన్ని నిర్మించి, 50 ఏళ్ల పాటు గ్రంధాలయ ఖర్చులను సైతం అందించడం అభినందనీయమన్నారు. గురుకులాలు అభివృద్ధి చెందడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, ప్రభుత్వం గురుకులాలు, జూనియర్ కాలేజిలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఎమెల్సీ నర్సిరెడ్డి జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సదీప్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, డిసిపి నారాయణరెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోలి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచ గడ్డం బాల్‌రెడ్డి, ఎంపిటిసి స్వప్న రాజశేఖర్, ఎస్ఎంసి చైర్మన్ జ్యోతి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అమరేందర్‌రెడ్డి, ఎంవిఎప్ ఫౌండర్ ఆర్.వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జంతు సంక్షేమ చట్టాల అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాలి



**నల్లగొండ, ఆగస్టు 03, ప్రభాతవార్త:**

మూగ జీవాలైన జంతువులను క్రూరత్వం నిరోధించే జంతు సంక్షేమ చట్టాలు అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మానవులతో పాటు జీవించే జంతువులను అనవసరంగా ఇబ్బందులు పడకుండా, హింసించకుండా వాటి సంక్షేమానికి ప్రభుత్వం చట్టాలు చేసి కఠినంగా నిబంధనలు అమలు పరుస్తున్నదని అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చాంబర్‌లో సమాజంలో జంతుల పట్ల క్రూరత్వాన్ని నిరోధించేందుకు పశు సంవర్ధక శాక ఏర్పాటు చేసిన ఎస్.పి.సి.ఏ. కమిటి సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జంతువుల పట్ల దయ, కరుణతో ఉండుటకు పాఠశాలల్లో ప్రత్యేక క్లాసులు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ప్రణాళిక రూపొందించవలసిందిగా జిల్లా విద్యాశాఖాదికారి సూచించారు. ప్రతి మున్సిపాలిటీ కుక్కలు, పందులు, కోతుల ఉత్పత్తి నియంత్రణకు ఏనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్‌లను ఆదేశించారు. అక్రమంగా జంతువులను వదించుట, సహాయం చేయుట ప్రయత్నం చేయుట చంపటం, ప్రోత్సహించడం చట్ట ప్రకారం పెనాల్టీ, 3 నెలల జైలు శిక్ష రెండూ విధించవచ్చని తెలిపారు. అక్రమంగా జంతువులను వధించే స్లాటర్ హౌజ్‌లపై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రంలో అనాథ జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు 5 ఎకరాల స్థలం కేటాయంచాలని సభ్యులు కలెక్టర్‌ను కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో పశు సంవర్ధక శాకాధికారి డాక్టర్ శ్రీనివాస్, డి.పి.ఓ. విష్ణువర్ధన్, డి.ఈ.ఓ భిక్షపతి, డిపిఆర్ఓ శ్రీనివాస్, రవాణాశాఖ అధికారి, సురేష్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు, జంతు సంరక్షణ కమిటి సభ్యులు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని అడ్డుకున్న దేశ్‌ముఖి గ్రామస్తులు

**భూదాన్‌పోచంపల్లి రూరల్, ఆగస్టు 03 ప్రభాతవార్త :**



మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో అధికార పార్టీకి చెందిన భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని నాయకులు, గ్రామస్తులు బుధవారం అడ్డుకున్నారు. రాష్ట్ర మంత్రి సబితా ఇంద్రారెడ్డి పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గ్రామానికి విచ్చేశారు. ఎమ్మెల్యే గోబ్యాక్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. 8 ఏండ్లు గడుస్తున్నా దేశ్‌ముఖి రోడ్డు పనులు పూర్తి చేయడంలేదని గతంలో ఉమామాధవరెడ్డి హయాంతో జరిగిన అభివృద్ధి పనులే తప్ప ఇప్పటివరకు కొత్త అభివృద్ధి ఏమి జరగలేదని గ్రామస్తులు మండిపడ్డారు. వర్షాల తాకిడితో రోడ్డు గుంతలమయంగా మారి నీరు నిలిచి రోడ్డు బాగలేక బస్సులు రాకపోవడంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే మీద గౌరవంతో ఇన్ని రోజులు వేచి ఉన్నామని రోడ్డు పనులు పూర్తి చేయకుంటే రాజ్‌గోపాల్‌రెడ్డి మాదిరిగా ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి రాజినామ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యార్థులు రోడ్డు వెంబడి నమస్కారం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రోడ్డు పనులు వెంటనే చేయిస్తానని ఎమ్మెల్యే హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో యుత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కనమోని శంకర్ యాదవ్, ఉపసర్పంచ్ మచ్చెం దర్, నాయకులు రాజారాం, దుర్గం జంగయ్య, వెంకటేశ్, లింగస్వామి, యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులైన కళాకారులకు ఫించన్‌లు ఇవ్వాలి




సమావేశంలో మాట్లాడుతున్న ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహ్మా

నల్లగొండ టౌన్, ఆగస్టు 03, ప్రభాతవార్త:

కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అర్హు లైన ప్రతి కళాకారునికి ఫించన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ప్రజానాట్య మం డలి రాష్ట్ర అద్యక్ష కార్యదర్శులు పల్లె నర్సింహ్మా, కురిమిద్దె శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని మగ్దుమ్ భవన్‌లో తెలంగాణ ప్రజానాట్య మం డలి జిల్లా 13వ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి కళాకారులకు వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఇండ్లు లేని నిరుపేద కళా కారులకు డబుల్‌బెడ్ రూం నిర్మించి ఇవ్వాలన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో వి ఎని ఆడిటోరియం నిర్మించాలన్నారు. బస్సులు, రైళ్ళలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, గణే ష్, గంట నగేష్, పరమేష్, ప్రవీణ్, సైదమ్మ, మహేష్, ఆడిమయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. జిల్లా అధ్యక్షునిగా బి. జగన్, కార్యదర్శిగా పాండురంగారావులను ఎన్నుకొన్నారు

## తల్లిపాల వారోత్సవాలు

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 3ః

ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలోని కొత్తపల్లి-1 అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి డిస్టిక్ యూనిసెఫ్ కోఆర్డినేటర్ నాగునాయక్ హాజరై తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. కరోనా వచ్చినా తల్లి నుండి కూడా తగిన జాగ్రత్తలు పాటిస్తూ బిడ్డకు పాలు ఇవ్వవచ్చని తెలిపారు. అదే విధాంగా హైస్కూల్‌లోని విద్యాంస్థలకు వారి యొక్క అరోగ్యంపై, పరిశుభ్రత అహారం, బాల్య వివాహాలు, టోల్ ఫ్రీ నెంబర్స్ 1098, 181, 100 నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు. కార్య క్రమంలో సూపర్‌వైజర్ పరిమి రజిని, పాఠశాల హెచ్‌ఎమ్ ఝాన్సీరాణి, ప్రైమరీ హెచ్‌ఎమ్ సునిత, సంఘబంధ సీసీ చారి, ఎఎన్‌ఎమ్ పార్వతి, లలిత, అంగ న్‌వాడీ టీచర్స్ వజ్రమ్మ, గోవిందమ్మ, సునిత, అశావర్కర్లు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడు సహకరించాలిః మున్సిపల్ కమీషనర్



దుకాణదారులకు జరిమానాలు విధిస్తున్న దృశ్యం

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 3ః

పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడు సహాకరించాలని హాలియా మున్సిపాల్ కమీషనర్ వీరారెడ్డి అన్నారు. బుధవారం హాలియాలోని పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించి ప్రభత్వుం నిబంధనలు అనుగుణంగా లేని ప్లాస్టిక్ అమ్మకం దారులకు జరిమినా విధించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పర్యావరణానికి ప్లాస్టిక్ వాడకం ముప్పు అని ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు స్వచ్చందంగా నిషేదించి చేతి సంచులు వాడాలని కోరారు. కార్యక్రమంలో కమీషనర్ వీరారెడ్డి, పర్యావరణ అధికారి రవికుమార్, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలు తగ్గించాలి

తిరుమలగిరి సాగర్, అగస్టు 03, ప్రభాతవార్తః

నిత్యావసర ధరలు తగ్గించాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రమావత్ మునినాయక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ నెల 5న ఢిల్లీలో జరిగే ధర్నాను జయప్రధం చేయాలని కోరారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

చండూరు రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త

మున్సిపాలిటీ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం - 1లో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. ఈ పాల వలన పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్క బాలింత తమ పిల్లలకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు ఇతర ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం సౌజన్య, సుకన్య, ఆశా వర్కర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ సునీత, ఆయా మునీషా, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## వర్గీకరణ సాధించే వరకు ఉద్యమం ఆగదు

నిడమనూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త

ఎస్సీల ఎబిసిడి వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేసూ_ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్ర౦లో చేపట్టిన రిలే నిరహార దీక్షలు బుధవారం 3వ రోజుకు చేరాయి. ఈ సంద ర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బొజ్జ చిన్న మాదిగ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాదిగలను మోసపూరిత వాగ్దానాలతో మోసం చేసి ఒదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మోష, ముదిగొండ వెంకటేశ్వర్లు, ఊట్కూరు గ్రామశాఖ అధ్యక్షుడు బాషిపాక సైదులు, బొజ్జ కృష్ణ, గంటకంపు వెంకన్న, పోలేపల్లి సైదులు, అఖిల్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిర్మించాలి

నాంపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త

నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు బస్టాండ్‌ను నిర్మించి విద్యార్థులు, ప్రజల ఇబ్బందులు తీర్చాలని బిజెవైఎం జిల్లా కోశాధికారి పానగంటి మహేష్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదవలేక చదువును మధ్యలోనే వదిలేస్తున్నారన్నారు. ఈ విషయంలో జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డికి పలుమార్లు వినతిపత్రాలు అందించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. అదే విధంగా మండల కేంద్రంలో బస్టాండ్ లేక దూర ప్రయాణాలు చేసే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్టాండ్‌ను నిర్మించే వరకు భారతీయ జనతా యువమోర్చా ఉద్యమాలు చేస్తుందన్నారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

మర్రిగూడ, ఆగస్టు 3 ప్రభాతవార్త

ఎస్సీల ఎబిసిడి వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేసూ_ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు బుధవారం 8వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాదిగలను మోసపూరిత వాగ్దానాలతో మోసం చేసిందని విమర్శించారు. అధికారంలోకి రాగానే 100 రోజుల్లో పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత హామీని విస్మరించి మాదిగలను నిలువునా మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి జిల్లా తిరుమలేష్, మండల అధ్యక్షుడు దామెర సత్తయ్య, ఉపాధ్యక్షుడు గ్యార శ్రీను, అధికార ప్రతినిధి ముదిగొండ రమేష్, కన్వీనర్ దామెర కళ్యాణ్, ఏడ్ల నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఎల మండల నూతన కార్యవర్గం ఎన్నిక

మునుగోడు, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండల గ్రామ రెవిన్యూ సహాయకుల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మహేశ్వరం శంకరయ్య, అధ్యక్షులుగా చింతపల్లి మల్లయ్య, ఉపాధ్యక్షులు వగ్గు యాదయ్య, కార్యదర్శిగా గురిజ యాదయ్య, కోశాధికారిగా పోగుల లింగస్వామి, కోకన్వీనర్‌లుగా జిట్టబోయిన నరేందర్, మొగుదాల నర్సింహ, దాములూరి ధనసూర్యలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ ఎన్నిక పత్రాన్ని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి వెంకటయ్య, జిల్లా కోకన్వీనర్ వడ్డపల్లి నర్సింహ, డివిజన్ కోకన్వీనర్ ఎస్‌కె ముజుబుర్ రెహ్మాన్, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

మునుగోడు, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు ఆడెపు సైదులు ముదిరాజ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుతున్న విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొజ్జ సుజాత శ్రీను, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రఫీక్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దోటి సైదులు, వార్డు సభ్యులు వర్జలా రాంబాబు, రేపాక శంకర్, బొజ్జ భిక్షం, పూర్ణచారి, ఆడెపు రవి, రేబెల్లి అశోక్, రెడ్డిమళ్ల వెంకటేష్, నర్సింహ, ప్రభాకర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఎల సమ్మెకు కాంగ్రెస్ నాయకుల సంఘీభావం



సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

మునుగోడు, ఆగస్టు 3 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని గత 10 రోజులుగా విఆర్ఎలు చేపట్టిన సమ్మెకు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, టిపిసిసి అధికార ప్రతినిధి పున్నా కైలాష్‌నేత, ఎఐసిసి సభ్యురాలు పాల్వాయి స్రవంతి, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పటేల్ రమేష్‌రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి సుధీర్‌రెడ్డిలు విఆర్ఎల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా విఆర్ఎలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన విఆర్ఎలకు ప్రమోషన్లు, 55 సంవత్సరాలు నిండిన విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. విఆర్ఎల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు వారికి అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, విఆర్ఎలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ పథకాల సేవలు అందించడంలో బ్యాంక్ కరస్పాండెంట్ల పాత్ర కీలకం




నల్లగొండ, ఆగస్టు 03, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ పథకాలకు సంబందించిన సేవలు సత్వరం అందేందుకు బ్యాంక్ కరస్పాండెంట్‌ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ కార్యాలయంలో నిర్వహించిన బ్యాంక్ కరస్పాండెంట్ ఏజెంట్‌ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గ్రామంలో గడపగడపకు పారదర్శకంగా అందించేందుకు బ్యాంక్ సహకారంతో బ్యాంక్ కరస్పాండెంట్ ఏజెంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. గ్రామీణ స్థాయిలో 26శాఖలకు సంబందించిన సేవలు 24గంటలు అందించేలా కృషిచేయాలని ఆదేశించారు. బ్యాంక్ కరస్పాండెంట్ సేవలు 32 మండలాలల్లో అమలులోకి తేనున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి బ్యాంక్ సఖీ ద్వారా ఆధార్ నమోదు నవీకరణ ఆధార్ అనుసంధాన చెల్లింపు వ్యవస్థను అమలు చేయడం ఇ కోర్టుల ద్వారా ఫైల్ స్థితిని తనిఖీ చేసే సౌకర్యం ఎంఎస్‌ఎంఇ కింద నమోదు చేసుకునే సౌకర్యం వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరికి దరఖాస్తు ఎల్పీజి సిలిండర్ల రిఫిలింగ్ కొరకు బుకింగ్ ఫాస్ట్ టాగ్ కొనుగోలు రైల్వే టిక్కెట్ బుకింగ్ వంటి సేవలు గ్రామస్థాయిలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. గ్రామ ప్రజలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు కల్పించేందుకు బ్యాంక్ సఖి పద్దతిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్యాంక్ సఖి ద్వారా సేవలు పొందిన అనంతరం తప్పని సరిగా రశీదు పొందాలని వినియోగదారులకు సూచించారు. అనంతరం బ్యాంక్ కరస్పాండెంట్ ఏజెంట్లకు బయో మెట్రిక్ ఆతేంటికేశన్ పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి కళిందిని లీడ్ బ్యాంక్ మేనేజర్ శర్మలు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

త్రిపురారం, అగస్టు 3 ప్రభాతవార్త

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరు సహకరించాలని ఎస్ఐ శోభన్‌బాబు అన్నారు. నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన అయనను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి బుధవారం ఘనంగా సత ్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు గట్టు యాదగిరి, అవిరెండ్ల మట్టయ్య, కో-అప్షన్ సభ్యులు ఎస్‌కె హుసేన్, సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస ్కర్‌నాయక్ అధ్వర్యంలో ఎస్ఐ శోభన్‌బాబును శాలువాలతో ఘనంగా సత ్కరించారు. అయన వెంట ఉషానాయక్, కిషన్ నాయక్‌లున్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీచేయాలి

**చిట్యాల, అగస్టు 3 ప్రభాతవార్త**

ప్రభుత్వ చౌకధరల దుకాణాలద్వార 14 రకాల నిత్యవసర సరుకులు పంపిణ చేయాలని ఐద్వా రాష్ట్రకమిటి సభ్యురాలు జిట్ట సరోజ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో చిట్యాలలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిత్యవసర సరుకులు పంపిణీచేసి ఆహార భద్రత చట్టాన్ని అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పామనుగుల్ల జయ్యమ్మ, కౌసల్య, ధనలక్ష్మీ, అండాలు, విజయలక్ష్మీ, షమీనా, కల్పన తదితరులు ఉన్నారు.

## 31లోగా సిఎంఆర్ ధాన్యం సమర్పించాలి: డిఎస్ఓ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న డిఎస్ఓ వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 3 ప్రభాతవార్త**

ఈనెల 31లోగా మిల్లర్లు సిఎంఆర్ ధాన్యం సమర్పించాలని డిఎస్ఓ వెంకటేశ్వర్లు అదేశించారు. బుధవారం మండల పరిధిలోని శివరామకృష్ణ మిల్లులో ఎఫ్‌సిఐ సివిల్ సప్లయ్ అధికారులతో కలిసి ధాన్యం మిల్లులు తనిఖీ చేసిన అనంతరం అయన మాట్లాడుతూ మిర్యాలగూడ పరిధిలో 46 మిల్లులు సిఎంఆర్ ధాన్యం సమర్పించాల్సి ఉందని, బియ్యం సమర్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నెలా ఖరుకు వరకు మిల్లులకు గడువు ఇచ్చిందన్నారు. మిల్లు యాజమాన్యం అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మొత్తం బకాయిలు ఉన్న ధాన్యం ఎఫ్‌సిఐకి పంపాలన్నారు. లేకపోతే తదుపరి శాఖపరమైన చర్యలు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మిల్లర్లు కర్నాటి రమేష్, గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకట రమణచౌదరి(బాబి), డిటి రామకృష్ణారెడ్డి, అర్ఐ సురేందర్‌సింగ్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ మల్లేశ్వరిపై కేసు నమోదు

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 3 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ కాలనీకి చెందిన అంగన్‌వాడీ టీచర్ జూలకంటి మల్లేశ్వరిపై టూటౌన్ పోలీసులు బుధవారం చీటింగ్ కేసు నమోదు చేశారు. సిఐ నిగిడాల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం 29వ వార్డు బంగారుగడ్డ అంగన్‌వాడీ కేంద్రం నుంచి మంగళవారం అర్ధరాత్రి చిన్నారుల, గర్భిణీ మహిళలకు అందించాల్సిన పౌష్టికాహారాన్ని అక్రమంగా తరలిస్తుండగా స్థానిక కౌన్సిలర్ జావిద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి నెల స్త్రీ శిశు సంక్షేమశాఖ నుంచి కేంద్రానికి మంజూరయ్యే పప్పు, పాలు, గుడ్లు, నూనె తదితర పౌష్టికాహార పదార్థాలు పూర్తిస్థాయిలో పంపిణీ చేయకుండా ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకున్నట్లుగా అందిన ఫిర్యాదు మేరకు విచారించి నివేదికను అర్డీఓ అందించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మల్లేశ్వరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## వీఅర్‌కు ట్రాఫిక్ ఎస్ఐ

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 3 ప్రభాతవార్త**

అవినీతి అరోపణలు ఎదుర్కొన్న మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ షేక్ సైదులుపై బదిలీ వేటుబడింది. డ్రంక్అండ్‌డ్రైవ్ తనిఖీల పేరుతో బాధితుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా ఎస్ఐపై అరోపణలు వచ్చాయి. ఎస్పి రెమా రాజేశ్వరి అదేశాల మేరకు డిఎస్పి వై.వెంకటేశ్వర్‌రావు విచారణ జరిపి నివేదిక అందించారు. నివేదిక అధారంగా ట్రాఫిక్ ఎస్ఐ సైదులును ఎస్పి వీఅర్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జనవరిలో బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ సైదులు కేవలం ఏడు నెలల వ్యవధిలోని వీఅర్‌కు వెళ్లడం చర్చనీయ అంశంగా మారింది.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సాహించాలి: ఎస్ఐ

**త్రిపురారం, అగస్టు 3 ప్రభాతవార్త**

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమని ఎస్ఐ జి.శోభన్‌బాబు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ స్వర్ణోత్సవాల్లో భాగంగా ఈనెల 13 నుండి 15 వరకు మండలకేంద్రంలో నిర్వహించే ఉమ్మడి నలగొండ జిల్లాస్థాయి కబడ్డీ పోటీల కరపత్రాన్ని అవిష్కరించారు.

## నూతన ఓటరు నమోదుకు సహకరించాలి

**నార్కట్‌పల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామాలలో కూడా చేపట్టనున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మండల తహశిల్దార్ శ్రీనివాస్ రెడ్డి కోరారు.బుధవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులతో ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో కూడా అర్హులైన నూతన ఓటర్లు తమ పేర్లను నమోదు చేయించుకునేలా అవగాహన కల్పించాలని కోరారు .కార్యక్రమంలో డిప్యూటి తహశిల్దార్ మురళి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మంగ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ తోడ్పాటు అభినందనీయం

**చౌటుప్పల్, ఆగస్టు 3 ప్రభాతవార్త**

జుగ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని సర్పంచు బాతరాజు సత్యం అన్నారు. దివీస్ యాజమాన్యం పంతంగి గ్రామంలోని జెడ్పీ, ఎంపిపి పాఠశాలల్లో రూ.8.82 లక్షల వ్యవహారంతో సమకూర్చిన నోటు పుస్తకాలు, వాటర్ బాటికల్స్, షూజ్, స్కూల్ బ్యాగులను బుధవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అందజేశారు. గ్రామ ప్రజల పక్షాన దివీస్ యాజమాన్యంకు సర్పంచు సత్యం కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైరమ్మన్లు అంతటి అశోక్, రొడ్డ భగత్‌సింగ్, ప్రధానోపాధ్యాయులు బల్లా బాలరాజు, పి.మురళీ మోహన్, ఉపాధ్యాయులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంటకరాజు తదితరులున్నారు.

## మత సామరస్యతను కాపాడేది టిఆర్ఎస్ ప్రభుత్వం : ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి

**ఆలేరు, ఆగస్టు 3 ప్రభాతవార్త**

మత సామరస్యతను కాపాడేది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో సర్పంచు కట్ట సమరసింహారెడ్డి, ఎంపిటిసి జూకంటి అనురాధ అనిల్‌తో కలిసి బుదవారం అశూర్‌కాన్ పీర్లకొట్టాన్ని వారు ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. తెలంగాణ సర్వమత సమ్మేళనాల కలయిక అని సిఎం కేసిఆర్ అన్ని వర్గాల వారికి సమాన ప్రతిపత్తి కలిగేలా అభివృద్ధి చేస్తున్నారన్నారు. టంగుటూరు గ్రామంలో ప్రారంభం చేసుకున్న అశూర్ ఖానాను మోహారం సండుగ జరిగే మాసంలోనే పీర్ల కొట్టం అందుబాటులోకి రావడం సంతోషకమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు నీల రామన్న, వార్డు సభ్యులు జూలపు శేఖర్‌రెడ్డి, మద్దూరి కుమార్, ఇక్కిరి లక్ష్మీ, చింతకింది నర్సింహులు, భూపెల్లి ప్రేమ్ సాగర్, గ్రామ రపజలు సయ్యద్ రేహమాన్, జాఫర్, సాబేర్, సాజిద్, వాజిద్, రషిద్, మల్లేశం, భిక్షపతి, నామాల కృష్ణమూర్తి, గోపాల్, అంజిరెడ్డిడ, వనజ, సోమిరెడ్డి, కొమురయ్య, రాములు, శివ, కేశవులు, రాంనర్సయ్య, శివయ్య తదితరులున్నారు.

## అదిరింపులకు బెదిరింపులకు ఆగము

**నార్కట్‌పల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**

ఎవరి అదిరింపులకు బెదిరింపులకు అమ్మనబోలు మండల సాధన సమితి పోరాటం ఆగబోదని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట స్వామి అన్నారు.బుధవారం మండల సాధన సమితి రిలే నిరాహార దీక్షల శిబిరంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.3 మండలాల్లోని 14 గ్రామపంచాయితలతో నూతన అమ్మనబోలు మండలం ఏర్పడే దాకా పోరాటం ఆగదని ఆయన పేర్కొన్నారు.నార్కట్‌పల్లి, శాలిగౌరారం, రామన్నపేట మండలాల తహశిల్దార్ కార్యాలయాలను మూకుమ్మడిగా ముట్టడించి అమ్మనబోలు నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని తహశిల్దార్ల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సిద్దమవుదామని ప్రజలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ బద్దం వరలక్ష్మీ రాంరెడ్డి, ఎంపిటిసి కొంపల్లి సైదులు, రైతు సమితి అధ్యక్షుడు పజ్జూరి నర్సిరెడ్డి, ఉపసర్పంచ్ ఎడమ జానారెడ్డి, శివ ప్రసాద్, మురళి, వెంకన్న, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## టెండర్లు పూర్తి



**నార్కట్‌పల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వివిధ హక్కులకు గాను నిర్వహించిన టెండరు కమ్ వేలం కార్యక్రమంలో పాదరక్షలు భద్రపరుచు హక్కు,కోడెలకు ఎండుగడ్డి సప్లయి చేయు హక్కు, ఎలక్ట్రిక్ సామాగ్రి సప్లయి చేసే హక్కుల మినహా అన్ని టెండర్లు పూర్తి అయినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్ తెలిపారు.కార్యక్రమంలో దేవస్థాన అభివృద్ధి కమిటి సభ్యులు చిక్కుళ్ళ యాదగిరి, బొబ్బలి దేవేందర్, మారుపాకల ప్రభాకర్ రెడ్డి, చీర మల్లేష్, వంపు శివ శంకర్, కొండేటి వేణు, దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్లగొండ పరిశీలకురాలు ఎమ్.వెంకటలక్ష్మీ, టెండరుదారులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన ఆంగన్‌వాడీ -4 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న ముఖ్య అతిధిగా పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యతను గురించి బాలింతలకు వివరించారు.అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగపరుచుకుని తమ పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని కోరారు.కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్,అన్నపూర్ణ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రూ.2 లక్షల విరాళం అందజేత

**చౌటుప్పల్, ఆగస్టు 3 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగారెడ్డిగూడెంలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ దేవాలయానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన సొంత నిధుల నుంచి సమకూర్చిన రూ.2 లక్షల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం ఉబ్బు వెంటకయ్య, మొగుదాల రమేష్‌గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, సందగళ్ల విజయ సతీష్, కొరగోని లింగస్వామి, నాయకులు చింతల సాయిలు, ఆలయ కమిటీ నాయకులు బోదుల నర్సింహా, ఊదరి నర్సింహా, ఆరుట్ల యాదయ్య, ఊదరి యాదయ్య, ఆరుట్ల లింగస్వామి, నరేష్, స్వామినాధం, శ్యామ్, స్వామి, శివకుమార్, బోవయ్య, శంకరయ్య, ముత్తయ్య, పెంటయ్య, బొమ్మిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సుర్కంటి వెంకట్‌రెడ్డి, నరేష్, శంకరయ్య, గణేష్ తదితరులున్నారు.

## ఇన్నాళ్ళకు జ్ఞానోదయం

**నార్కట్‌పల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీలో గెలిచినా అభివృద్ధి సాధ్యపడదని ముందస్తుగా ఊహించి నియోజకవర్గ అభివృద్ధికొరకు కాంగ్రెస్ పార్టీనుండి టీఆర్ఎస్‌కి మారిన నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య వైఖరి పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆయనపై ఆరోపణలు చేసిన కోమటిరెడ్డి సోదరులు చిట్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మా పార్టీనుండి మారితే చూడండి అని అన్న మాటలు గుర్తు లేదా ఇప్పుడు అభివృద్ధి పదం పాడుతూ పార్టీ మారుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, ఇన్నాళ్ళకు జ్ఞానోదయం కలిగిందా అని టీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు కాంగ్రెస్‌లో ఉంటే అభివృద్ధి సాధ్యపడదని గ్రహించారా అని ప్రశ్నిస్తున్నారు.పార్టీ మారిన వారిని ఓడిస్తామని అన్న వెంకట్‌రెడ్డి ముందు తన అన్నను ఓడించాలని లేదంటే వెంటనే రాజకీయ సన్యాసం తీసుకోవాలని స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆపదలో ఆదుకున్న వేముల



క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్న వేముల వీరేశం

**నార్కట్‌పల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో తమ పరిధిలో ఎవరైనా ఆపదలో ఉంటే తవంశక్తివంచన లేకుండా సహాయం చేయడంలో ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారు మాజి శాసన సభ్యులు వేముల వీరేశం. బుధవారం తన వ్యక్తిగత కార్యక్రమాలలో భాగంగా నియోజకవర్గంలో పర్యటిస్తున్న క్రమంలో మార్గ మధ్యలో నార్కట్‌పల్లి బైపాస్‌లో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదాన్ని గమనించి కారులో చిక్కుకుపోయిన క్షతగాత్రులను తన అనుచరుల సహాయంతో క్షమ్రంగా బయటకు తీసి వారిని అంబులెన్సులో స్థానిక కామినేని ఆస్పత్రికి తరలించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఇదివరకు కూడా ఎన్నో సార్లు ఇదే విధంగా క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించడంలో ముందుండి ఆపదలో ఆపన్న హస్తంగా ఉన్నారు అని ఆయన సేవలను పలువురు కొనియాడారు.

**మెమో పోయినది**

గాలింక శిరీష తండ్రి యాదయ్య గ్రామం కోటయ్యగూడెం మండలం చండూరు జిల్లా నల్లగొండ గారి టెన్త్‌క్లాస్‌మెమో (1526110762) సుమారు మూడు నెలల క్రితం చండూర్ హైద్రాబాద్ బస్సులో మార్గం మధ్యలో పడిపోయినది. కనుక దొరికిన వారు నాయొక్క సెల్‌నెంబర్ 9014907371కు సంప్రదించగలరని మనవి.

**సర్టిఫికెట్‌లు పోయినవి**

మోటకొండూర్ మండల పరిధిలోని చాడ గ్రామానికి చెందిన సలేంద్ర శ్రీశైలం తండ్రి నరసయ్య జులై 30వ తేదిన ఉదయం చాడ నుండి భువనగిరికి వెళ్తుండగా బస్సులో ఎస్ఎస్‌సి మెమో, ఓటర్ ఐడి, ఆధార్ కార్డు ఇతర సర్టిఫికెట్లతో కూడిన ఫైల్ పోయినది. దొరికిన వారు సెల్ : 9640093292ను సంప్రదించగలరు.

**IN THE DEBTS RECOVERY TRIBUNAL-II, TRIVENI COMPLEX (PALACE HEIGHTS) ABIDS, HYDERABAD**
**O.A.No.308 of 2022**

**BETWEEN:**
**M/s Canara Bank**
Balanagar Branch
JK Complex, 1st Floor, Main Road,
Balanagar, Hyderabad 500037.
**..Applicant**

**AND**

M/s AFS Constructions Pvt Ltd and others.
**...Defendants**

To
Smt Md.Shabanam Banu W/o.Mohd. Fiaz Ahmed, H.No.12-121, Sitarama puram Colony, Miryalguda, Nalgonda District-508001.
**...D6**

Sri's

Take Notice that the Applicant Bank, has filed a Suit against you for recovery of amount of **Rs.1,31,58,221.46 ps**. The matter is posted on **30.08.2022,** for your appearance make it convenient to appear before the Hon'ble Tribunal personally or through duly instructed counsel to answer the claim at 10.30 AM. Failing which the matter shall be decided on the meterial available.

**// BY THE ORDER OF THE HON'BLE TRIBUNAL//**

**M/s. Sangeeta Jaiswal**
Advocate
12-8-170 Mettuguda, Secunderabad.
**Cell: 98496 06329**

## వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలి

మేళ్ళచెరువు ఆగస్టు 03 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం మండల వీఆర్ఏల సంఘ ఆధ్వర్యంలో జరిగిన నిరవధిక సమ్మె, ధర్నా, నిరసన కార్యక్రమాలలో సిఐటియు జిల్లా కార్యవర్గసభ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూ వీఆర్ఏలకు పేస్కే ల్ అమలు చేయాలని, అర్హత గల వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని, 55 సంవత్సరాలు పెబడిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, వీఆర్ఏల న్యాయమైన కోరికలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో షేక్ జాన్‌మియా, మాలపాటి వెంకమ్మ, మళ్ల అనంతరావమ్మ, కాకునూరు ఆనందరెడ్డి, ఆసోబు ఈశ్వర్, షేక్ అన్వర్, అబ్దుల్లా, జానీ, ఎరకలపూడి వెంకటేశ్వర్లు, బెక్కెం కాశయ్య, యాంపంగు సంపత్, అన్ని గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## తల్లిపాలు పిల్లలకు శ్రీరామరక్ష

మేళ్ళచెరువు ఆగస్టు 03 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో గల 4వ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం జరిగిన గర్భిణీల, బాలింతల సమావేశంలో ఉప సర్పంచ్ బుస్సా లక్ష్మిశ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు శ్రీరామరక్ష అని అన్నారు. తల్లిపాల వలన చిన్నారులకు రోగనిరోధక శక్తి బలంగా ఉంటుందన్నారు. బాలింతలంతా తమ, తమ బిడ్డలకు తల్లిపాలే ఇవ్వాలని కోరారు. తదుపరి తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా రా ్యలీ నిర్వహించి పోషకాహారముల గు రించి, గర్భిణీల జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో ఉల్లి ప్రియాంక, అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## యూటర్న్‌లు ఏర్పాటు చేయాలని రాస్తోరోకో

నేరేడుచర్లటౌన్ ఆగస్టు 03 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణంలో స్థానిక ప్రజలకు, ప్రయాణీకులకు అనుకూలంగా సౌకర ్యంగా ఉండే విధంగా యు టర్ న్లు ఏరా ్పటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఐపార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణంలో రెండున్నర కిలోమీటర్ల మేరకు యు టర్న్‌లు లేకుండా నిర్మాణంచేయడం ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు. స్థానిక పోస్టాఫీస్‌కువెళ్లే రహదారిలో, ప్రధాన కూడలి వద్ద, లక్ష్మి ఆయిల్ కంపెనీ వద్ద, తహసిల్దార్ కార్యాలయం వెళ్లే రహదారుల వద్ద యు టర్న్‌లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపయోగపడని నిబంధనలు పాటించి అసౌకర్యానికి గురి చేయవద్దని కోరారు. ఈ రాస్తారోకోలో మండల సిపిఐ కార్యదర్శి ఎల్ల బోయిన సింహా ద్రి, వ్యవసాయ కారి ్మకసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, నా యకులు అంబటి భిక్షం, గైగుల శ్రీరాములు, గోరుగంత ం శ్రీనివాస్, చింతకాయల భద్రయ ్య, చిల్లంచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

నేరేడుచర్లటౌన్ ఆగస్టు03 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 6వ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు జరుపుకొని రా ్యలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సిహెచ్.నాగమణి మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు గంటలోపు ముర్రుపాలు పట్టించాలని, పిల్లలకు వెలకట్టలేని మొదటి టీకా తల్లి ముర్రుపాలే అనా ్నరు. మొదటి ఆ రు నెలలు తల్లిపాలు పట్టించడం వలన పిల్లలలో వ్యాధినిరోధక శక్తి పెరగడంతోపాటు అనారోగ్య సమస్యల నుం డి రక్షణ కల్పిస్తాయన్నారు. ఈ సందర్భంగా 6వ వార్డు కౌన్సిలర్ తాళ్లూరి సాయి అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్‌ను విరాళంగా అందజేశారు. ఈ కార్య క్రమంలో టీచర్ సరిత, ఆయా పద్మ, ఏఎన్ఎం సునిత, ఆశావర్కర్ యశోద తదితరులు పాల్గొన్నారు.

## చెప్పులు కుట్టే వారికి

## బియ్యం బహుకరణ

తిరుమలగిరి ఆగస్టు 03 ప్రభాతవార్త

ఎంజెఎఫ్ కెసి.జాన్‌బన్నీ బర్త్ డే సందర్భంగా తిరుమలగిరి లయన్స్‌క్లబ్ ఆధ ్వర్యంలో తిరుమలగిరి చౌరస్తాలో చె ప్పులు కుట్టుకునే వారికి 25కిలోల బియ్యం బ్యాగులను బుధవారం అందజేశారు. ఈ కార్య క్రమంలో అధ్యక్షులు జ లగం రామచంద్రంగౌడ్, ప్రధాన కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్, సోమేష్, గుండా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ ఆగస్టు 03 ప్రభాతవార్త

మండలంలోని బూరుగడ ్డ గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ షేక్ సలీమా రంజాన్ అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలు, టిబి కా ్యంప్, శానిటేషన్ క మిటి మీటింగ్ నిర్వహించారు. ఈ కా ర ్య క్రమంలో మండల వైద్యాధికారి కిరణ్‌కుమార్, ఎంపిహెచ్‌ఈవో ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, రామకృష్ణ, ఏఎన్ఎం విజయశ్రీ, ఎల్‌టి.రమేష్, మాధవి, పంచాయితీ కార్యదర్శి ఉపేందర్, వార్డుమెంబర్ అలీపాషా, ఆశావర్కర్, అంగన్‌వాడీ టీచర్, గ్రామ ప్రజలు త దితరులు పాల్గొన్నారు.

## అమరవరం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ ఆగస్టు 03 ప్రభాతవార్త



మండలంలోని అమరవరం గ్రామంలో ఐసిడిఎస్‌వారి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామసర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డిలతో ఎంపిపిగూడెపు శ్రీనివాస్, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డిలు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలనుమించిన ఔషధం లేదన్నారు. ప్రతి తల్లి తన పిల్లలకు మొదటి పాలు పంచడం వలన వారిలో రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ శిశుమరణాలను తగ్గించాలన్న ఉద్దేశ్యంతో పిల్లలలో పౌష్టికాహార లోపాన్ని నివారించుటకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతల సంరక్షణను ప్రభుత్వం ఎంతో శ్రద్ధతో నిర్వహిస్తుందన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించుటకు ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పు అయిన వారికి మగ పిల్లవాడు అయితే రూ.12 వేలు, కెసిఆర్‌కిట్, ఆడపిల్ల అయితే రూ.13 వేలు, కెసిఆర్ కిట్‌తోపాటు తల్లి, బిడ్డను అంబులెన్ ్సలో ఇంటికి పంపించే ఏర్పాటు ప్రభుత్వం చేస్తుందన్నారు. శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలను, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను బలోపేతం చేయుటకు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించేలా చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చై ర్మన్ అన్నెం శౌరెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిర్మల, వార్డుసభ్యులు సామల మట్టారెడ్డి, పుస్తెల లక్ష్మమ్మ, కార్యద ర్శి సైదులు, అంగన్‌వాడీ సిబ ్బంది అరుణ, వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, లింగగిరి సెక్టార్ వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగస్టు 03 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తరించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంత రం తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త లు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర్ చకులు, భక్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు వినతి పత్రం

## ఇచ్చి నిరసన తెలిపిన వీఆర్ఏలు

ఆత్మకూర్ ఎస్, ఆగస్టు 03, ప్రభాతవార్త:

ఆత్మకూరు ఎస్ మండలం కేంద్రంలో దీక్ష చేస్తున్న వీఆర్ఏలు బుధవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం దీక్ష చేస్తున్న వీఆర్ఏ లకు 10వ రోజు మండల కేంద్రం నుండి నెమ్మికల్ వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏల జిల్లా కో కన్వీనర్ కాసాని వెంకన్న, పల్లెల సైదులు,, మండల అధ్యక్షులు ముత్తయ్య ఉపాధ్యక్షులు వర్థా నాగయ్య, మండల కోశాధికారి సైదా, పాపయ్య, కవితా ,నాగయ్య, మహేష్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

రాజాపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:

రాజపేట మండలం నమిల ముల్లగూడెం గ్రామాలలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీ పరిధిలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. తల్లిపాల విశేషతను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు అంగన్వాడీ టీచర్లు ఆయాలు, యువతులు మొల్ల గూడెం పంచాయతీ కార్యదర్శి మౌనిక ఉపాధ్యాయురాలు సుమ వాణి, అరుణ, , నమిల టీచర్ గిరెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడికి

## భూమి శంకుస్థాపన

హుజూర్‌నగర్‌రూరల్ ఆగస్టు 03 ప్రభాతవార్త

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో ముదిరాజుల కులదైవం పెద్దమ్మ తల్లి గుడికి భూమి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ సలీమా రంజాన్, ముదిరాజు కులపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి అందిపుచ్చుకోవాలి ఎమ్మెల్యే

ఆలేరు టౌన్, ఆగస్టు 3, ప్రభాతవార్త:

యువత ఉపాధి అం దిపుచ్చుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున స్థానిక రైల్వే గేట్ వద్ద, యజమాని ఊళ్ళోజు సత్యనందం లలిత జ్యువలరీ వర్క్ షాప్‌ను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కమ్మంపల్లి శ్రీరాములు, ఊళ్ళోజు బ్రాహ్మాచారి, నర్సింహా చారి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు సేవ చేయడమే మా లక్ష్యం

ఆలేరు టౌన్, ఆగస్టు 3, ప్రభాతవార్త:

పేద విద్యార్థులకు సేవ చేయడమే మా లక్ష్యం అని సంఘ మిత్ర సేవా సమితి వ్యవస్థాపకులు బోట్ల సంపత్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు కంతుల శంకర్‌లు అన్నారు. బుధవారం రోజున సంఘ మిత్ర సేవా సమితి అధ్యర్యంలో స్థానిక గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో 50 మంది విద్యార్థులకు టిఫిన్ బాక్స్‌లు పంపిణీ చేశారు. అనంతరం బోట్ల సంపత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు మధ్యాహ్నం సమయంలో స్కూల్ నుండి గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహం వెళ్లేందుకు ఇబ్బంది పడుతుండంతో మా దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి టిఫిన్ బాక్సులు తీసుకెళ్లేందుకు టిఫిన్ బాక్స్‌లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మా సేవా సంస్థ ద్వారా ఇటీవల బి ఫార్మసిస్ట్ విద్యార్థికి సీటు కోసం 50000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్కిరి శ్రీనివాస్, కుళ్ళ సిద్దులు, రవి నాయక్, పద్మ రావు, ఏగ్గిడి శ్రీనివాస్, గుండు మధుసూదన్, తునికి దశరథ, బడుగు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో టిఆర్ఎస్ భవన నిర్మాణంలో గడప పూజ

యాదగిరిగుట్ట, ఆగస్టు 3, ప్రభాతవార్త:



టిఆర్ఎస్ పార్టీ భవన నిర్మాణంలో భాగంగా బుధవారం ప్రబుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత డిస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు గడప పూజ చేశారు. అనంతరం భవనంలో ప్రత్యేక హోమం పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమే0దర్ గౌడ్ ,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య, జెడ్పిటిసి అనురాధ , ఇతర కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మోతె, ఆగస్టు3, ప్రభాతవార్త:

పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ అన్నారు. కోదాడ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో 10 కుటుంబాలకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది. అని, మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టిఆర్ఎస్ ప్రబుత్వం పథకాలు దేశానికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సర్పంచులు, యూత్ మండల అధ్యక్షులు షేక్ జానీ పాషా, మండల నాయకులు శ్రీనివాస్, రవి, నూకల మధుసూదన్ రెడ్డి, గుండాల వీరస్వామి, ఇండ్ల కృష్ణ, దుశర్ల శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే బిడ్డలకు ఆరోగ్యం

నాగారం, జూలై 3, ప్రభాతవార్త:

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యమని పస్తాల సర్పంచ్ ఈశ్వరమ్మ అన్నారు. మండల పరిధిలోని పస్తాల అంగన్వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవం నిర్వహించినారు. ఈ సందర్బంగా సర్పంచ్ ఈశ్వరమ్మ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి ఒక వరమని పుట్టిన బిడ్డకు వెంటనే పాలు తాగించాలని బిడ్డలకు ఆరు నెలల వరకు తల్లి పాలు పట్టించాలని ఆమె తెలిపారు. ఈ సమాజంలో పల్లె దవాఖాన డాక్టర్ శ్రావణ్ కుమార్, ఏఎన్ఎం లక్ష్మీబాయి, ఆశ కార్యకర్త అనిత, అంగన్వాడి టీచర్ మంజుల, మేడ సుశీల, నాగమ్మ బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్డు కోసం ధర్నా

మోతె, ఆగస్టు 03, ప్రభాతవార్త:

సూర్యాపేట/ ఖమ్మం జాతీయ రహదారి విస్తరణ పనుల్లో మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామం వద్ద సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని బుధవారం గ్రామస్తులు డీఆర్ఎన్ క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. గ్రామం వద్ద సర్వీస్ రోడ్డు లేకపోవడంతో చుట్టూ తిరిగి రావాలని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి నుంచే మండలంలోని కూడలి, బుర్కచర్ల, గోల్ తండా, సర్వారం వివిధ గ్రామాల ప్రజలు వెళ్తుంటారని, దీంతో సర్వీస్ రోడ్డు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు గుర్తించి గ్రామం వద్ద సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఏపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలనీ అఖిల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

ఆత్మకూరు ఎస్, ఆగస్టు 03, ప్రభాతవార్త:

ఏపూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో చివ్వెంల మిర్యాల రోడ్డుపై సుమారు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి కావలసిన అన్ని రకాల సదుపాయాలు ఏపూర్ గ్రామంలో ఉన్నాయని మారు మూల గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లాలంటే రవాణా సౌకర్యాలు బాగోలేనందువలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే ఏపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృత్తం చేస్తామని వారు హెచ్చరించారు. ఆత్మకూర్ ఎస్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి ధర్నా చేస్తున్న ప్రాంతానికి అఖిలపక్ష నాయకులతో మాట్లాడి ధర్నాని విరమింపజేశారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా వచ్చి పోయే వాహనాలను పంపించారు. ఈ కార్యక్రమంలోఅఖిలపక్ష పార్టీల నాయకులు అవిరే అప్పయ్య, జిలేరు , కంచనపల్లి సైదులు, సానబోయిన ఉపేందర్ , లింగయ్య, గుండ్లపల్లి వీరయ్య, బుడిగ లింగయ్య, దామిడి రాజు, రావుల సంజీ,వ రేపాని ఉపేందర్, నవిల వెంకటేష్, రమేష్, నూకలగిరి ప్రసాద్ రెడ్డి, శ్రీరంగం, నజీర్ ,వెంకన్న, ఇస్తారి, నవిల లింగయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వం వీఆర్ఏల డిమాండ్లను పరిష్కరించాలి

తుంగతుర్తి, ఆగస్టు 03, ప్రభాతవార్త:

వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని వైయస్సార్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వీఆర్ఏలు చేస్తున్న సమ్మెకు బుధవారం మద్దతు ప్రకటించి మాట్లాడారు, సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కలించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ అవకాసం పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అంతకుముందు మండల జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో వీఆర్ఏలు చేస్తున్న సమ్మెలో జర్నలిస్టుపాల్గొని తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నజీర్, ఒరుగంటి శ్రీనివాస్, సుభాష్, మాజిద్, రామచంద్రు ఎల్లయ్య, ఉమేష్, శ్రీనులతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతకుంట్ల పరమేష్, మద్దిరాల మండల అధ్యక్షులు అంబటి రాములు, వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు వినోద్‌రెడ్డి, జిల్లా కన్వీనర్ రాధకృష్ణ, శ్రీను, భాస్కర్, మాణిక్యం వైఎస్ఆర్ టిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల శాతాన్ని పెంచాలి

రాష్ట్రష వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ శ్వేతా మహంతి

పెన్ పహాడ్, ఆగస్ట్ 03, ప్రభాత వార్త:



ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల శాతాన్ని పెంచాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ శ్వేతా మహంతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర బృందంతో కలిసి ఆకాశ్మీక తనిఖీ చేసి మాట్లాడారు వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని, ప్రతి రోగికి అవసరమైన మందులను అందించేందుకు మందులు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. అనంతరం కాన్పుల, అత్యవసర విభాగాల గదులను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి కరోన బుస్టర్ దోసుల వినియోగంపై అరా తీశారు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూముల సురేష్ రావు రాత్రి వేళల్లో డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దింతో అందుబాటులో ఉండని డాక్టర్, ఆరోగ్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం డైరెక్టర్ కేశవ్ పాటిల్, ప్రోగ్రాం అధికారులు పద్మజ, విజయ్ భాస్కర్, శ్రీనివాసు సాగర్, ప్రసాద్, డిప్యూటీ డిఎంహెచ్ఓ హర్షవర్ధన్, స్థానిక డాక్టర్ మణిదీప్, బృందం సభ్యులు నిరంజన్, విజయ్, శ్యాం సుందర్, సీసీ భా స్కర్ రావు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

దేవరకొండ, ఆగస్టు 03, ప్రభాతవార్త:

చిరు వ్యాపారుల ఆధ్వర్యంలో బుధవారం దేవరకొండ పట్టణంలో స్థానిక బస్టాండ్ సమీపంలోని తెలుగు తల్లి విగ్రహం వద్ద ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తై బజార్ రద్దు చేయాలని నిర్ణయించడం పట్ల వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌కు చిరు వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జానీ బాబా, నజీర్, మైబెల్లి, ఎన్ ఎన్ చారి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా అభివృద్ధి

పెన్ పహాడ్, ఆగస్ట్ 03, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు అతీతంగా రాష్టాన్ని అభివృద్ధి చేస్తోందని ఎంపిపి నేమ్మాది బిక్షం అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి గత సంవత్సరం తన సొంత నిధుల నిండి రూ. 6.50 లక్షలతో మంజూరు చేయగా నిర్మించిన పీర్ల చావిడి, ముస్లింల(ఆశ్ర ఖాన్)ను ప్రారంభించి మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ముస్లిం సోదరులకు న్యాయం చేకూర్చుతోందని అన్నారు. మంత్రి వ్యక్తిగత నిధులతో మండల కేంద్రంలో ముస్లింల ప్రార్థన స్థలం ఏర్పాటు చేసి ఈద్గా కట్టించడం జరిగిందని తెలిపారు. నూతనంగా ప్రారంభించిన పీర్ల చావిడిలో అనంతారం గ్రామ ప్రజలు ముస్లిం సోదరులందరూ ఆనందోత్సవాలతో మొహరం పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి మామిడి రేవతి పరందాములు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దింగరి యుగేందర్, పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ మస్తాన్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, పిఎసిఎస్ చైర్మన్ నాతల జానకి రామ్ రెడ్డి, సర్పంచ్ చెన్ను శ్రీనివాస్ రెడ్డి, జి. శ్రీనివాస్ రెడ్డి, ముస్లిం సోదరులు షేక్ షఫీ మైబెల్లి, భాష, షరీఫ్, లతీఫ్, సయ్యద్, హమ్మద్, సోను తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే నిర్మించాలి

దేవరకొండ, ఆగస్టు 03, ప్రభాతవార్త:

దేవరకొండ పట్టణంలో సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం వెంటనే నిర్మించాలని బుధవారం భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య మాట్లాడుతూ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి సంవత్సరం గడుస్తున్న నేటికీ నిర్మాణం చేపట్టకపోవడం బాధాకరమన్నారు. స్పెషల్ బడ్జెట్ 2021 అంచనా విలువ 4 కోట్ల 50 లక్షల రూపాయలు మార్కెట్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మార్కెట్ నిర్మాణాన్ని త్వరగా చేపట్టి వ్యాపారులకు న్యాయం జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. నిర్మాణ పనులు చేపట్టకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్, జల్దా భాస్కర్, సహదేవ్, రెడ్డి శంకర్, వస్కుల సుధాకర్, గంజి హరి, చండీశ్వర్, చిలక రాజు శ్రీను, శంకరయ్య, అజయ్, విజయ్, రమేష్, దసురు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘాల సమావేశం

రాజాపేట, ఆగస్టు 03, ప్రభాతవార్త:

రాజపేట మండలంలోని రఘునాథపురం వెంకటాపురం సోమవారం లక్ష్మక్కపెల్లి నమిలే బొందుగుల గ్రామాలకు సంబంధించిన గౌడ సంఘాలతో బుధవారం ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారి స్వగృహంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ త్వరలో ఆలేరు కేంద్రంగా నీరా సబ్ సెంటర్ ఏర్పరిచే అవకాశం ఉన్నందున ఆలేరుకు దగ్గరగా ఉన్న గ్రామాలలో ఈత మొక్కలను ఎక్కువగా పెంచాలని అందుకు కావలసిన దాదాపు 3000 మొక్కలను ప్రభుత్వం తరఫున వెంటనే ఏర్పాటు చేయిస్తానని మొక్కలు నాటడానికి కావలసిన అనువైన స్థలాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని అంతేకాకుండా ప్రతి గ్రామంలో గీతా కార్మికులు సొసైటీలో సభ్యత్వం కలిగి ఉండేలా చూడాలని చెప్పడం జరిగింది. గీత కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని వారికి మనోధైర్యం కలిగించడం కోసమే ఎంతో ప్రతిష్టాత్మకమైన నీరా పాలసీని తీసుకురావడం జరిగిందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, సోమవారం ఉప సర్పంచ్ జంపన్న గౌడ్, బత్తిని బలరాం గౌడ్, భీమగాని రాములు గౌడ్, డొంకన పాండు గౌడ్, గోపగాని బాలస్వామి, గుండెగోని సాయిలు, సీస శ్రీపతి, శ్రీను, బత్తిని పరశురాములు, కొండం రాజు, మార్క శివ, నవీన్ కర్ణాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జ రిగింది.

## 15వ రోజు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

సూర్యాపేట, ఆగస్టు 03, ప్రభాతవార్త:

బుధవారం దీక్ష బొడ్డు విజయ్ కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన దీక్ష శిబిరంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ మాదిగ యాతాకుల రాజన్న మాదిగ పాల్గొని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై 1996లో జస్టిస్ రామచంద్రన్ కమిషన్ మరియు 2004లో జస్టిస్ ఉష మెహర కమిషన్ దేశవ్యాప్తంగా ఎస్సీ 59 కులాలూ రిజర్వేషన్ల ఉపయోగంపై పరిశీలన చేసిన నివేదికను ఈ ప్రభుత్వాలకు అందజేసిన విషయం విధితమే అట్టి నివేదికలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిశీలించి ఎస్సీ వర్గీకరణ చేయాల్సినదా లేదా అని తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఎనిమిది సంవత్సరాలుగా మాదిగ ఉప కులాల నిరుద్యోగులకు చాలా అన్యాయం జరుగుతుందని వెంటనే ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం సంఘీభావంగా మాదిగ ఉద్యోగుల సమైక్య(ఎంఈఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపట్ల కృష్ణ మాదిగ ,నాయకులు బోస్కొ సురేష్ ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పెర వెంకట నరసయ్య ముదిరాజ్ సంఘీభావం తెలియజేశారు. ఈ దీక్షలో మహాజన సోషలిస్టు పార్టీ ఎమ్మార్పీఎస్, జాతీయ సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కనుకుంట్ల వెంకన్న మాదిగ, ములకలపల్లి మల్లేష్ మాదిగ , బోడ్డు విజయ్ కుమార్ మాదిగ, బుర్రి శ్రీనివాస్ మాదిగ సతీష్ మాదిగ ,సిద్దిల శ్రీనివాస్ మాదిగ, అర్జున్ సింగ్, రమేష్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాల హాస్టల్‌ను తనిఖీ చేసిన జిల్లా ఆహార భద్రత అధికారిణి స్వప్న

నాగార్జునసాగర్, ఆగస్టు 03, ప్రభాతవార్త:



నాగార్జున సాగర్ హిల్‌కాలనీలోని మహాత్మ జ్యోతిభాపూలే బిసి గురుకుల పాఠశాల హాస్టల్‌ను బుధవారం నల్లగొండ జిల్లా ఆహార భద్రత అధికారిని స్వప్న అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆహార ధాన్యాలను భద్రపరిచే గదులను ఆహారధాన్యాల నాణ్యతను, విద్యార్థులకు వడ్డించే వంటకాలను పరిశీలించారు. అనంతరం ఆమె సంతృప్తినిని వ్యక్తం చేసినట్లు ప్రిన్సిపల్ రజనీకాంత్ విలేకరులకు తెలిపారు. వీరి వెంట డిప్యూటి వార్డెన్ సునీత, ఉపాధ్యాయులు, ఆంజనేయులు, నరేష్ ఉన్నారు.

## రెవిన్యూ సహాయకుల డిమాండ్లను పరిష్కరించాలి

మాడ్గులపల్లి, ఆగస్టు 03, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవిన్యూ సేవలందిస్తున్న గ్రామ సహాయకుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆలిండియా ముస్లిం సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ యూసుఫ్ అన్నారు. మాడ్గులపల్లి మండల కేంద్రంలో విఆర్ఏలు చేస్తు_న్న సమ్మెకు బుధవారం ఆయన మద్దతు ప్రకటించి మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీ మేరకు విఆర్ఏలకు పే స్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 55 ఏళ్ళు పైబడిన విఆర్ఏ స్థానంలో వారి వారసులను నియమించి అర్హులైన వారికి పదోన్నతలు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏలు మహమ్మద్ అలీ, అనూష, నగేష్, ప్రణీత, మృదుల, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సాయి బృందావనం మహిమాన్విత పుణ్యక్షేత్రం

భూదాన్‌పోచంపల్లి రూరల్, ఆగస్టు 03 ప్రభాతవార్త :

సాయి బృందావనం మహిమాన్విత పుణ్యక్షేత్రం అని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దేశ్‌ముఖి సాయి బృందావనాన్ని ఆమె సందర్శించారు. జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డితో పాటు ఆమె సాయినాదునికి ప్రత్యేక పూజలు చేశారు. అష్టబుజ దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ సాయినాధుని ఆశిస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. సాయి బృందావనం ప్రశాంతతకు నిలయమని ప్రతీ ఒక్కరూ భక్తిబావాన్ని అలవర్చుకోవాలని కోరారు. దేవాలయాన్ని అద్భుతంగా రూపొందించిన నారాయణస్వామిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ సూరజ్‌కుమార్, ఎంపిపి మాడుగుల ప్రబాకర్‌రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపిపి పాక వెంకటేశ్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, గ్రామ సర్పంచ్ దుర్గం స్వప్న నరేష్, ఎంపిటిసి చిల్లర జంగయ్య, నాయకులు కందాల భూపాల్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, అందెల హరీష్ యదవ్, ముత్యాల మహిపాల్‌రెడ్డి, బత్తుల శ్రీశైలం, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, పగిళ్ల రాంరెడ్డి, చంద్రం యాదవ్, యాకరి నర్సింగ్‌రావు, బాల్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

మోటకొండూర్, ఆగస్టు 03 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పిసిసి పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేశ్ యాదవ్ ఆద్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మునుగోడు ప్రజలపై ప్రేమతో రాజినామ చేయలేదని కాంట్రాక్టు దక్కించుకోవడానికే రాజినామ చేసి మునుగోడు అభివృద్ది కోసం రాజినామ చేసినట్లు డ్రామాలు ఆడుతున్నడన్నారు. సోనియా గాంధి నమ్మకాన్ని వమ్ము చేశాడని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాస్కరుని రఘునాధరాజు, ఆలేటి ఉప్పలయ్య, ఎస్సిసెల్ అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, జంపాల నాగచందర్, మంజూర్‌ఖాన్, వంగ శివ, గణేష్, పి.గణేష్, సురేందర్‌రెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 03 ప్రభాతవార్త :

పాఠశాలలో విద్యార్థుల కనీస సామర్థ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని నోడల్ అధికారి పి.ప్రబాకర్ అన్నారు. బుధవారం పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రెండవ విడత ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 39 మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు తెలుగు, ఆంగ్లము, పరిసరాల విజ్ఞానం గణితంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఇంధిరా, రీసోర్స్‌పర్సన్ విజయలక్ష్మి, రాజేశ్వరి, రవికాంత్, నాగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వీఆర్ఏల ఆందోళనలు

గుండాల, ఆగస్టు 03 ప్రభాతవార్త :

పేస్కేల్ వర్తింపజేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ విఆర్ఏల సంఘం ఆద్వర్యంలో కొనసాగుతున్న ఆందోళన కార్యక్రమం ఉధృతంగా కొనసాగుతున్నాయి. వంటావార్పు కార్యక్రమాలు చేపట్టడంతోపాటు వినూత్నమైన శైలిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏల సంఘం ప్రతినిధులు మహబూబ్ అలీ, మమత, లక్ష్మయ్య, సంజీవ, శివ, రాజు, సత్తయ్య, బాస్కర్, మదు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి

భువనగిరి, ఆగస్టు 03 ప్రభాతవార్త :

విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతిచెందిన సంఘటన బుధవారం హన్మపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మండలంలోని హన్మపురం గ్రామంలో పిట్టల పాండు ఆవు మేసుకుంటు పక్కనే ఉన్న మోటర్ సర్వీస్ వైర్ తాకడంతో అక్కడికక్కడే మృతిచెందింది. సుమారు రూ.70 వేల వరకు నష్టం వాటిల్లింది. కావున ప్రభుత్వం కుటుబానికి నష్టపరిహం ఇచ్చి పాడిరైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సింగిల్‌విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఖాళీగా ఉన్న పల్లె దవాఖానాలకు వాన్‌ఇన్ ఇంటర్వ్యూలు

భువనగిరి, ఆగస్టు 03 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో పల్లె దవాఖానాలో ఖాళీగా ఉన్న మండల వైద్యధికారి 31 పోస్టులు భర్తీ చేసేందుకు వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని, యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డాక్టర్ మల్లికార్జున్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 4వ తేది నుండి 11వ తేది వరకు జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని అన్నారు. అర్హతలు ఎంబిబిఎస్ పూర్తి చేసి ఎస్సి,ఎస్టి,బిసి,ఈడబ్ల్యూఎస్ వారికి 35 సంవత్సరాలు, మాజి సైనికులు, వికలాంగులు, ఓసి, బిసి వారికి క్రిమిలేయర్ పరిధిలో లేనివారికి 37 సంవత్సరాలు, ఇతర రాష్ట్రాలవారికి 34 సంవత్సరాల వయస్సు ప్రాతిపదికన ప్రతి సంవత్సరం 0.5 శాతం మార్కులు వెయిటేజ్ ఉంటుందన్నారు. 90 శాతం మార్కులు విద్యార్హతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## యునిటి కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం

భువనగిరి, ఆగస్టు 03 ప్రభాతవార్త :

మండల పరిధిలోని యునిటి ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ అంపాటి శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ ఇమ్మడి రాజీవ్ ఆద్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీజి కళాశాల ప్రిన్సిపల్ సరిత, ఇస్మాయిల్, ప్రియాంక, నందిని, పావణి, మహేష్, సునిత, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడిలో అంబర్‌పేట శంకర్ ప్రత్యేక పూజలు

భువనగిరి, ఆగస్టు 03 ప్రభాతవార్త :

స్థానిక ఎల్లమ్మ గుడిలో అంబర్‌పేట్ శంకర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ తోటకూరి వెంకటేష్ యాదవ్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ అమ్మవారి దయతో సకల సంపదలతో తులతూగాలని ఆ కాంక్షించారు. ఈ కార్యక్రమంలో జోగి శ్యామల, పెంట శంకర్, నాగెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

భువనగిరి, ఆగస్టు 03 ప్రభాతవార్త :

పార్లమెంట్ సమావేశంలో ఎస్సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని లేనియెడల బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ యాత్రను పల్లెల్లో తిరగనివ్వమని ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్, దుబ్బాక రామకృష్ణ మాదిగ పేర్కొన్నారు. స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద ఎస్సి వర్గీకరణ కోసం రీలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు పెడతామని హామి ఇచ్చి నేటికి 8 సంవత్సరాలు పూర్తి అవుతున్నా వర్గీకరణ విషయం లేవనెత్తలేదన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ సందెల శ్రీనివాస్ మాదిగ, దుబ్బ దానయ్య, కుశంగల కుమార్, దర్గాయి దేవేందర్, జహంగీర్, దుబ్బ బాలు, దుబ్బ సింహాద్రి, బీసి సంఘం నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

భువనగిరి, ఆగస్టు 03 ప్రభాతవార్త :

జిల్లాలో ఎడతెరపు లేకుండా కురిసిన వర్షాల వల్ల ప్రజలు సీజనల్ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కె.మల్లికార్జున్‌రావు పేర్కొన్నారు. కాచ్చి చల్లార్చిన నీరు తాగాలని, వేడి ఆహారం తినాలని, తరచు చేతులు శుభ్రం చేసుకోవాలని, హోటల్ మరియు బయటి ఆహారాలకు దూరంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, దోమల పెరుగుదలను నియంత్రించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని సూచించారు.

## మొక్కలు నాటిన ఏబివిపి నాయకులు

భువనగిరి, ఆగస్టు 03 ప్రభాతవార్త :

అఖిలభారత విద్యార్థి పరిషత్ అనుబంధ సంస్థ అయిన ఎస్ఎఫ్‌డి ఆద్వర్యంలో మండలంలోని తుక్కాపురం గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్‌డి కన్వీనర్ సామల సాయికుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించాలంటే మొక్కలు నాటడమే ప్రధాన కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాశోలు మణికంఠ, కల్లెం దావిద్, గడసందుల వర్ధన్, బొడిగె ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11 నుండి వడాయిగూడెంలో భోనాలు

భువనగిరి, ఆగస్టు 03 ప్రభాతవార్త :

ఈ నెల 11 నుండి 14 వరకు వడాయిగూడెం గ్రామంలో భోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించాలని గ్రామ పాలకవర్గం, కులపెద్దలు, గ్రామ ప్రజలు నిర్ణయించారు. సర్పంచ్ గుండు మనీష్ అధ్యక్షతన ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ నెల 11న యాదవులు బుగ్గ పోచమ్మకు, 13న గౌడ కులస్తులు కాటమయ్యకు భోనాలు సమర్పించాలని, 14వ తేదిన సమిష్ఠ్యంగా అన్ని కులస్తుల వారు రేణుక ఎల్లమ్మ దేవి, పోచమ్మ, మైసమ్మ దేవాలయాలకు భోనాలు తీయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆమని, కుల పెద్దలు బబ్బూరి యాదగిరిగౌడ్, శెట్టి కిరణ్‌యాదవ్, పబ్బాల లక్ష్మయ్య వంశరాజ్, కోట పెద్దస్వామి మాదిగ, కోట లక్ష్మయ్య, గ్రామ పెద్దలు కల్లెం కృష్ణగౌడ్, నీల ఓంప్రకాష్‌గౌడ్, రాసాల నర్సింహ యాదవ్, చుక్కల శంకర్ యాదవ్, బబ్బూరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మారి స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో పండ్ల మొక్కల పంపిణీ

భువనగిరి, ఆగస్టు 03 ప్రభాతవార్త :

మండలంలోని తుక్కాపురం, నమాత్‌పల్లి గ్రామాల్లో బృహత్ పల్లె ప్రకృతి వనంలకు మారి స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో ఎంపిడిఓ జి.నరేందర్‌రెడ్డి చేతులమీదుగా సర్పంచ్‌లు ఎల్లంల శాలిని జంగయ్య, నోమలు పద్మ మహేందర్‌రెడ్డిలకు 14 రకాల పండ్ల మొక్కలను అందజేశారు. అంతరించిపోతున్న అడవుల పునరుద్దరణ కార్యక్రమంలో మారి సంస్థ గ్రామాల్లో అహర్నిషలు కృషి చేస్తుందని రైతులు ఆర్థికంగా అభివృద్ది సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రాజు, అనీల్, శ్రీనివాస్‌రెడ్డి, మారి ప్రతినిధులు మాసాని వెంకన్న, రాసాల సుధాకర్, వంగాల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

భువనగిరి, ఆగస్టు 03 ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని బుధవారం జిల్లా కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో రావినారాయణరెడ్డి ఆశయాలను పూర్తి చేయడం కోసం పెద్ద ఎత్తున మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 22వ తేదిన జిల్లా కేంద్రంలో 10 వేల మందితో గొప్ప ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభకు కేంద్ర, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ముదిగొండ రాములు, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్‌గౌడ్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, కార్యవర్గ సభ్యులు చింతల పెంటయ్య, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పిట్టల శంకర్, ఇంజ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## గోడపత్రికలు ఆవిష్కరణ

నడిగూడెం, ఆగస్టు 3 ప్రభాతవార్త

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహరాజ్ 372వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రమైన నడిగూడెంలో బుధవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఆగస్టు 7న హైద్రాబాద్‌లో జరిగే జయంతి ఉత్సవాలకు గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జైగౌడ్ జాతీయ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు సురగాని లింగయ్యగౌడ్, కలకోవ సర్పంచ్ సుజాత వీరబాబుగౌడ్, రవిబాబు, మల్లయ్య, బెల్లంకొండ లక్ష్మీనారాయణ, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాసాల సాగుపై అవగాహన

నడిగూడెం, ఆగస్టు 3 ప్రభాతవార్త

పశువులకు వచ్చే వ్యాధులు, నివారణ చర్యలు, పశుగ్రాసాల సాగుపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక పశు వైద్యశాలలో బుధవారం నిర్వహించారు. పశు సంవర్ధకశాఖ డాక్టర్స్ ఫార్మా, అలంబిక్ ఫార్మా కంపెనీల సహకారంతో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ డాక్టర్ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ పశుగ్రాసాల సాగుపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 65 గేదెలకు ఉచితంగా చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, జిల్లా సహాయ సంచాలకులు వెంకన్న, రూప్‌కుమార్, అనిల్, పశు వైద్యాధికారులు భాస్కర్, అఖిల, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

నడిగూడెం, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండలంలోని వేణుగోపాలపురం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ చేపట్టారు. సర్పంచ్ గండమళ్ల స్వరూపా వెంకన్న, ఎంపిటిసి గోలి సునీత మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమన్నారు. వారోత్సవాల ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



నడిగూడెం, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంలో సిఎం సహాయనిధి చెక్కులను బుధవారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పంపిణీ చేశారు. నడిగూడెం, ఎఖ్లాస్‌ఖాన్‌పేట, రామచంద్రాపురం తదితర గ్రామాలకు చెందిన వారికి చెక్కులను అందజేశారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకే ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఆదుకుంటుందన్నారు. ధరఖాస్తు చేసుకున్న వారందరికీ సిఎం సహాయనిధి నుండి ఆర్థిక సహకారం అందుతుందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఉపసర్పంచ్ నసీమా, సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, టిఆర్ఎస్ నాయకులు చంద్రయ్య, బొల్లం శ్రీనివాస్, ఎస్‌కె జలీల్, నాగేశ్వరరావు, అనంతుల ఆంజనేయులు, వీరస్వామి, కోటిరెడ్డి, బోనగిరి ఉపేందర్, ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు

మునగాల, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో బుధవారం మునగాల మండల కేంద్రానికి చెందిన సంగిశెట్టి సుధాకర్ కుమారుడు మణికంఠ పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనాథ, వృద్దుల మధ్య కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు, పెళ్లి రోజు, ఇతర వేడుకలను అనాథ, వృద్ధాశ్రమాల్లో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, సుధాకర్ కుటుంబ సభ్యులు, వృద్దులు, అనాధలు పాల్గొన్నారు.

## వీఆర్ఎల వినూత్న నిరసన

మునగాల, ఆగస్టు 3 ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలని గత 10 రోజులుగా సమ్మె చేస్తున్న వీఆర్ఎలు బుధవారం వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ఎలు తహసీల్దార్ కార్యాలయం నుండి నిరసన ర్యాలీ చేపట్టి ప్లకార్డులతో నినాదాలు చేస్తూ జాతీయ రహదారి వెంబడి గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అసెంబ్లీ వేదికగా ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏల సంఘం నాయకులు, వీఆర్ఎలు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

కోదాడ రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త



అభాగ్యులకు అండగా, ఆర్థిక భరోసాగా సిఎం సహాయనిధి పథకమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 138 మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి పథకం నుండి మంజూరైన రూ. 45.43 లక్షల చెక్కులను ఆయన భాదితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. సిఎం సహాయనిధి పేద జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఆపదలో సిఎం సహాయనిధి ఆపద్భాంధవుడిగా ఆదుకుంటుందన్నారు. మానవతా దృక్పథంతో సిఎం కెసిఆర్ సిఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకున్న వారందరికి ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నారన్నారు. భాదితులు అవసరమైన సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, జడ్పీటీసి కృష్ణకుమారి, చందు నాగేశ్వరరావు, సామినేని ప్రమీల, కందుల చంద్రశేఖర్, గుండెల సూర్యనారాయణ, ఖదీర్, షఫీ, మైసా రమేష్, ఖాజా, బెజవాడ శ్రవణ్, వంటిపులి శ్రీనివాస్, చింతల నాగేశ్వరరావు, సాధిక్, మామిడి రామారావు, సంపెట ఉపేందర్, శెట్టి సురేష్‌నాయుడు, పోటు రంగారావు, గంధం పాండు, బత్తుల ఉపేందర్, వంశీ, గంటా శ్రీనివాసరావు, కనగాల శ్రీధర్, కోదాటి కృష్ణయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు బోనాల పండుగ

మునగాల, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మునగాలతో పాటు మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో నేడు బోనాలు(ముత్యాలమ్మ) పండుగను ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొకు ్కలు తీర్చుకోవాలన్నారు. పండుగను ఘనంగా భక్తిశ్రద్దలతో శాంతిపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

కోదాడ రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ సోమిరెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ తేజ విద్యాలయలో బుధవారం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ సైబర్ నేర జాగృతి దివస్ సందర్భరంగా సైబర్ నేరాల మీద అవగాహన, రహదారి భద్రతా నియమాలు, ఆడపిల్లల పట్ల చెడు ప్రవర్తనపై అవగాహన కా ర్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కరోనా అనంతరం పిల్లలు, పెద్దలు అందరూ సెల్‌ఫోన్, ఇంటర్నెట్ వంటి సైబర్ టెక్నాలజిని వాడడం పెరిగిందని, దీనిని అవకాశంగా తీసుకుని కొంత మంది సైబర్ నేరగాళ్లు ఇంటర్నెట్‌లో రకరకాల పద్దతుల్లో మోసాలు చేస్తున్నారని విమర్శించారు. పిల్లలు ఇంటర్నెట్‌లో ఆన్‌లైన్ గేమ్స్ ఆడడం, రకరకాల యాప్ స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడంతో మనీ ట్రాన్స్ ఫర్ కూడా చేస్తున్నారని ఈ విషయాల పట్ల ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన తరువాత మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్‌తో వాహనాలను నడపాలన్నారు. ఒకవేళ 18 ఏళ్లలోపు వారు వాహనాలను నడిపి యాక్సిడెంట్ చేసినా, ఎవరినైనా యాక్సిడెంట్‌లో చంపితే వారి తల్లిదండ్రులకు 10 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని వివరించారు. రహదారి నిబంధనలు తల్లిదండ్రులకు చెప్పాలని, వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత గంజాయి, సిగరెట్, మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలన్నారు. యువత సామాజిక మాధ్యమాలు, సినిమాల ప్రభావానికి లోనై త్వరగా మత్తు పదార్ధాలకు అలవాటుపడుతున్నారన్నారు. ఎవరైనా గంజాయి వంటి నార్కోటిక్ డ్రగ్స్ వాడినా, కలిగి ఉన్నా, రవాణా చేసినా చట్టప్రకారం ఏడేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ డిఎన్ ప్రసాద్, ఎస్ఐ సాయి ప్రశాంత్, ఎఎస్ఐ లింగయ్య, పాఠశాల భోదన, భోదనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోశాల, యాగశాలకు శంఖుస్థాపన

అనంతగిరి, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల కొండపై వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో యాగశాలకు, గోశాల నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. సుమారు లక్ష రూపాయల వ్యయంతో దాతల సహకారంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి నిర్మాణానికి దాతలుగా కిష్టాపురం, కోదాడకు చెందిన పలువురు విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కత్రం బాపూజిరెడ్డి, యరసాని కుమార్, అర్వపల్లి సత్యనారాయణ, గవిని రామకృష్ణ, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో రోడ్డు ప్రమాదంలో రాజాపేట మహిళ మృతి

తుర్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో మహిళ మరణించిన సంఘటన బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజాపేట మండల కేంద్రానికి చెందిన గౌటె సతీష్ భార్య ఆగుచైతన్య(27) హైద్రాబాద్ మౌళాలి నుండి రాజాపేటకు బైక్‌పై వెళుతుండగా తుర్కపల్లి మండలం కేంద్రంలో ఇండియన్ దాబా ఎదురుగా బొలోరో వాహనం ఢీకొట్టింది. దీంతో చైతన్య అక్కడికక్కడే మరణించింది. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం భువనగిరి ఆసుపత్రికి తరలించారు. ఏఎస్ఐ కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో తల్లి మరణంతో చేతిలో ఉన్న కూతురును చూసే హృదయ విదారక సంఘటన అందరినీ కలచివేసి కంటనీరు పెట్టారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

టిపిసిసి నేత కొండేటి మలయ్య

నకిరేకల్ ఆగస్టు 3 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్లో చట్టబద్ధత,కాంగ్రెస్ పార్టీలో దళితులకు సముచిత స్థానం కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ దళిత లీడర్లు అంతా కలిసి ఢిల్లీలోని తెలంగాణ ఏఐసీసీ ఇన్చార్జ్ మానిక్యం ఠాగూర్‌కు, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు ఢిల్లీలో వినతిపత్రం అందజేసినట్టు టిపిసిసి కార్యదర్శి కొండేటి మల్లయ్య పేర్కొన్నారు. ఈసందర్భంగా కొండేటి మల్లయ్య మాట్లాడుతూ ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలను కలిసి కాంగ్రెస్ పార్టీ పక్షాన చట్టసభలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టేందుకు పోరాటం చేయాలని, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అన్ని నియోజకవర్గ దళిత నాయకులతో కలిసి వినతి పత్రాలు అందజేసినట్లు వెల్లడించారు.

# గంజాయి అక్రమ రవాణాదారులకు కొమ్ము కాస్తున్న అధికారులు

కోదాడ టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త

గంజాయి అక్రమ కేసులో అసలు నిందితులను వదిలేసి సామాన్య ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను దోషులుగా, బలిపశువులుగా చేస్తూ అధికారులు, పోలీసులు అక్రమాలకు పాల్పడే వారికి కొమ్ము కాస్తున్నారని బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు గుండెపంగు రమేష్ ఆరోపించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు రోజుల క్రితం నకిరేకల్, తిప్పర్తి ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్న పోలీసులు నేటి వరకు ఎటువంటి విలేకరుల సమావేశం ఏర్పాటు చేయకుండా, దొరికిన గంజాయిని చూపించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. అసలు దోషులను తప్పించేందుకు అమాయక ప్రజలను దోషులుగా చిత్రీకరిస్తూ వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. 1500 కెజిల గంజాయి పట్టుబడితే 400 కెజిలు మాత్రమే చూపించారని, మిగతా 1100 కెజిల గంజాయిని ఏమి చేశారని, అధికార పార్టీ నాయకులను కేసు నుండి తప్పించి నిరుపేదలైన రెక్కాడితే గానీ డొక్కాడని వారిని బలవంతంగా ఇరికించారన్నారు. అసలు నేరస్తులను పట్టుకునేంత వరకు బిఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని, అవసరమైతే ప్రజా సంఘాలను, అఖిలపక్ష నాయకులను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాడుతామని తెలియజేశారు. ఈ సమావేశంలో కందుకూరి ఉపేందర్, మామిడి రవికుమార్, సయ్యద్ రఫీ, బరిగల పుల్లయ్య, కాంపాటి శ్రవణ్‌కుమార్, నాగమణి, నిర్మల, కర్ల ప్రేమ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ మాఫియా దందా మానుకుంటే మంచిది

ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్

డిండి, ఆగస్టు 3 ప్రభాతవార్త

రేషన్ రుచి మరిగిన మాఫియా దేవరకొండ నుంచి పలాయనం చిత్తగించాల్సిందే అని పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మస్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన డిండిలో పట్టుబడ్డ అక్రమ రేషన్ బియ్యానికి కు పంచనామా నిర్వహించారు. ఈసందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ అధిక ధరకు రేషన్ బియ్యం కొని అధికధరకు ఆ బియ్యంను పౌల్ట్రీ కి, అవసరం ఉన్న వారికి చేరవేస్తూ దందాకు అలవాటు పడ్డ మాఫియా కుపూర్తి అడ్డుకట్ట వేస్తానన్నారు. ఇందు కోసం పక్కా వ్యూహం తో..దిండిని అష్ట దిగ్బంధనం చేసి, రేషన్ బియ్యంను ఎవరూ ఎవరికి అమ్మకుండా..కొనకుండా కట్టుదిట్టమైన నిఘాను నిరంతరం కొనసాగిస్తా అని స్పష్టం చేశారు. సర్నీడతండాకు చెందిన దస్రు రేషన్ బియ్యంను జనం వద్ద అధిక ధరకు కొనుగోలు చేసి కల్వకుర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న పౌల్ట్రీ కి అత్యధిక ధరకు అమ్మి సొమ్ము. చేసుకుంటున్నాడని తెలిపారు. వాహనాన్ని పోలీసుల అదుపులో ఉంచి. స్వాధీన పరచుకున్న బియ్యంను దేవరకొండ గిడ్డంగికి తరలిస్త నన్నారు.

# పాముకాటుకు బాలుడి మృతి

డిండి, ఆగస్టు 3 ప్రభాతవార్త

పాముకాటకు బాలుడు మృతిచెందిన సంఘటన మండలంలోని కొప్పులదోన జేత్యాతండాలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి గ్రామానికి చెందిన

రమావత్ లచ్చు కుమారుడు రమావత్ చరణ్ (12) డిండి ఆదర్శ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు హైద్రాబాద్‌కు వెళ్లడంతో తన తాతవద్ద ఉన్నాడు. మంగళవారం తాను పాముపై దాటానని తాతకు చెప్పాడు. అయితే రాత్రి నిద్రించిన చరణ్ తెల్లవారేసరికి తనకు తల తిప్పుతుందని చెప్పడంతో స్థానికంగా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరిస్థితి విషమంగా మారడంతో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతు మృతిచెందాడు.అయితే పాము రాత్రి కాటువేసిందా.. లేక దాటానని చెప్పినప్పుడు కాటు వేసిందా అనేది తెలియకుండా ఉంది. బాలుడి తల్లిదండ్రులు విలపిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది.

# తల్లిపాల వారోత్సవాలు

డిండి, ఆగస్టు 3 ప్రభాతవార్త

తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా డిండి పట్టణంలో అంగన్‌వాడీ సిబ్బంది తల్లులకు, తల్లిపాల గురించి వివరించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది మాట్లాడుతూ బిడ్డపుట్టిన వెంటనే బిడ్డను తల్లివద్దకు చేర్చి తల్లిబిడ్డ చర్మస్పర్శతో ఉంచి ఏమాత్రం ఆలస్యం చేయకుండా గంటలోపే ముర్రుపాలు బిడ్డకు పట్టాలన్నారు. తల్లిపాలు కాకుండా డబ్బాపాలు ఇవ్వవద్దన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బి.సత్యవాణి, బి.చంద్రకళ, జి.లావణ్య, ఎ.ఎన్ఎం రుక్సా నా, ఆశా కార్యకర్తలు సరిత, జ్యోతి, ఆయాలు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి: చెన్నకిష్టయ్య

తుర్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో ఇరవైనాలుగు గంటలు సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభత్వం వెంటనే గుర్తించాలని ఆసంఘం జిల్లా అధ్యక్షులు చెన్న కిష్టయ్య కోరారు. బుధవారం తుర్కపల్లిలో మండల సంఘం అధ్యక్షులు పెండెం రవి అధ్యక్షతన జరిగిన మండలస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం గుర్తింపు కార్డులివ్వాలని, 50సంవత్సరాలు పైబడిన వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిస్కె నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు రాజ్‌కుమార్, పెంటయ్య, బాలయ్య, శివయ్య, కల్యాణం కృష్ణ, సత్యం, నగేష్, నరేష్, లక్ష్మన్, మహేష్, రవి, శేఖర్, షరీఫ్, బాలచందర్, ఎల్లేశ్, యూసుఫ్ తదితరులున్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్

కోదాడ రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని, జిల్లాలోని వివిధ ఆసుపత్రులను బుధవారం వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు శ్వేతా మహంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహజ ప్రసవాలపై సిబ్బంది దృష్టిసారించాలని ఆమె ఆదేశించారు. ఆసుపత్రిలో మొదటి కాన్పు చేయించుకున్న 35 మందిలో 24 సహజ ప్రసవాలు ఉండడం శుభపరిణామమన్నారు. ప్రభుత్వ ఆసుప త్రులలో సహజ ప్రసవాల సంఖ్యను మరింత పెంచేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. అనవసర సిజేరియన్‌ల వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. అనంతరం ఆసుపత్రిని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించే ట్రూ నాట్ క్షయ వ్యాధి పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిఎంహెచ్‌వో డాక్టర్ హర్షవర్ధన్, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, జిల్లా ఆ సుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, హాస్పిటల్ సూపరింటెండెంట్ రజిని, రాష్ట్ర ప్రోగ్రాం అధికారులు పద్మజ, రాజేశం, శ్రావణ్, జిల్లా ప్రోగ్రాం అధికారులు జయ శ్యాంసుందర్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ చంద్రశేఖర్, వైద్యులు జాన్సీ, సురేష్, విజయ్, వైష్ణవి తదితరులు పా ల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

టిపిసిసి నేత దైద రవీందర్

కట్టంగూర్, ఆగస్టు 3 ప్రభాతవార్త

గ్రామాల్లోని రెవెన్యూ సహాయకులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న విఆర్‌ఎలకు సంఘీభావంగా దీక్షలో కూర్చున్నారు. ఈసందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 10 రోజులుగా తహశీల్దార్ ఆఫీసుల ముందు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఈ సందర్భంగా దైద రవీందర్ వారికి రూ.ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కా ంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి సాగర్, జిల్లాకాంగ్రెస్ నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ నగేష్‌మహేశ్వరీ,కాంగ్రెస్‌నాయకులు చింత వెంకట్‌నర్స్, కొంపెల్లి యాదయ్యగౌడ్,రెడ్డిపల్లి స్వామి, కాపుగంటి గోపి, గోగు సైదులు,కట్టంగూర్ వార్డు మెంబర్లు ఉట్కూరి శ్రీను శ్రీకాంత్,మధుఔలీజుఎ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జీ అల్లి అంజన్, యూసుఫ్, బొడ్డుపల్లి ఉపేందర్, నక్షత్, సతీష్, నరేష్ లు పాల్గొనగా దీక్షలో వీఆర్ఏ ల మండల అధ్యక్షులు గాదరి జానయ్య, గోలి అంతయ్య,గద్దపాటి సైదులు,మల్లికార్జున్,నార్ల నిర్మల,సువర్ణ,ల క్ష్మి,మల్లేశ్వరి, నాగన్న,ఎల్లయి స్య,ప్రదీప్,రాములు సాయిలు, నాగార్జున పాల్గొన్నారు.

# కూలిన పిట్టగోడ, యాదాద్రి ఘాట్‌రోడ్డు

భయంతో కొండపైకి వెళుతున్న భక్త జనం

యాదగిరిగుట్ట, ఆగస్టు 3 ప్రభాతవార్త

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ్మాస్వామి వారి దర్శనానికి వెళ్లే ఘాట్‌రోడ్డు ఇటీవల కురిసిన వానలతో కూలింది. బుధవారం ఉదయం పిట్టగోడ, రోడ్డుకూలిపోవడంతో దర్శనానికి వెళ్ళే భక్తులు భయంతో కొండెక్కుతున్నారు. ప్రస్తుతం వాహనాలను అనుమతిస్తున్న మొదటి ఘాట్‌రోడ్డు పై పుట్ట ఎదురుగా టిటర్నింగ్ వాల్‌కూలిపోగా సగం వరకు రోడ్డు ధ్వసం అయింది. దీంతో అడ్డుగా ప్రమాద సూచిక బోర్డులను హోంగార్డులు ఏర్పాటుచేసి కొండపైకి వెళ్లే వారికి జాగ్రత్తలు చెబుతున్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

డిండి, ఆగస్టు 3 ప్రభాతవార్త

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఎల్లమ్మతల్లి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందన్నారు. సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం టీఆర్ఎస్ సర్కారు కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలోని 4,805 ఆలయాల ధూప, దీప, నైవేధ్యాల కోసం ప్రభుత్వం ప్రతి దేవాలయానికి రూ.6వేలు చొప్పున గౌరవ వేతనం చెల్లించి ఆదుకుంటున్నదన్నారు. దీనిలో రూ.2వేలు నిత్య పూజల కోసం, రూ.4 వేలు అర్చకుల కోసం ప్రభుత్వం కేటాయిస్తోందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఆలయాల కు పునర్వైభవం వచ్చిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రబుత్వం దేవాలయా లకు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, పిఎసియస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, భగవంతరావు, ముదిగొండ ఏలేష్ పాల్గొన్నారు.

























# హుజుర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఐకాన్‌గా నిలుస్తున్న ఎమ్మెల్యే శానంపూడి

- సుమారు 3వేల కోట్లతో అభివృద్ధి పనులు

- అంకిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న సామాజిక సేవ

గరిడేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త



గతంలో ఎన్నడు లేని విధంగా హుజుర్‌నగర్ నియోకవర్గం ఎమ్మెల్యే శానంపూడి నేతృత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుంది. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 3వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టటం జరిగిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పేర్కొన్నారు ఎన్నికై రెండున్నర సంవత్సరాల కాలంలో గత 20 సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి పనులు జరిగాయని చెపుతు హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి తన జన్మదినం సందర్భంగా ఆయన ప్రత్యేకంగా బుధవారం ప్రభాతవార్త తో మాటడారు. నియోజకవర్గంలో 7చెక్ డ్యాంలు, నియోజకవర్గంలోని అనేక ప్రధాన రహదారులు నిర్మించడంతో పాటు ప్రతి గ్రామపంచాయతీకి 20 లక్షలు మండల కేంద్రాలకు 30లక్షల ఎస్‌డిఎఫ్ అభివృద్ధి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అనేక కొత్త ఎత్తిపోతల పథకాలను మంజూరు చేయ డమే కాకుండ గతంలో ఉన్న లిఫ్టులు మరమ్మత్తులు చేయించి నిర్వహణకు ఎటువంటి ఇబ్బంది కలుగ కుండ ఉండేందుకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, వీటికి సంబంధించిన టెండర్ పనులు ముగించుకొని త్వరితగతిన ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు చేపట్టేందుకు రంగం సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి సహాయనిధి కింద బాధితులకు నిధులు అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద నియోజకవర్గంలోని 7 మండలాల్లో 2వేల 348 మంది బాధిత కుటుంబాలకు సుమారు 10కోట్లు నిధులతో ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. ఇవే కాక నియోజకవర్గంలోని 7 మండలాలకు 82కోట్ల 60లక్షల ఎస్‌డిఎఫ్ నిధులు, దీంతో పాటు మండల కేంద్రాలకు 150కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. డిఎమ్ఎఫ్‌టి కింద 19కోట్ల 92 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. వీటితోపాటు కళ్యాణలక్ష్మి, రైతబంధు, రైతుభీమా లాంటి ప్రభుత్వ పథకాల ద్వారా నియోజకవర్గంలో సామాన్య కుటుంబాలకు చెందిన వందలాది లబ్ధిదారలకు కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు. ఇంకా నియోజకవర్గంలో చేయాల్సిన పనులు ఉన్నాయని, వాటి అభివృది కోసం కృషి చేస్తుంటే కొంతమంది ఉద్దేశపూర్వకంగా అభివృద్ధి పనులు జరగకుండా అనేక ఆటంకాలు కలిగిస్తు కోర్టులను ఆ శ్రయిస్తున్నారని అయిన వాటన్నింటిని అధిగమించి అనుకున్న లక్ష్యాలను సాధించేదిశగా శరవేగ ంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఎవరెన్ని ఆటంకాలు కలిగించినా, విమర్శలు చేసినా నియోజకవర్గం అభివృద్ధికోసం నన్ను ఎన్ను కున్న ప్రజలకోసం అందరికి అందుబాటులో ఉంటు టిఆర్ఎస్ నాయకు లు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో అహర్నిశలు అభివృద్ధికోసం పాటుపడుతానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో పారదర్శకంగా అందించేం దుకు అధికార యంత్రాంగం పనిచేస్తుందని, నియోజకవర్గం అభివృద్ధిలో పార్టీ నాయ కులు, కార్యకర్తలతో పాటు అధికారుల సహ కారం కూడ తోడైనట్లు తెలిపారు. పథకాల అమలు చేయటంలో పారదర్శకత కోసం నిరంతరం పర్యవేక్షణ చేస్తు ముందుకెళ్తున్నట్లు తెలిపారు. అనేక మంది సామాన్య కుటంబాలకు చెందినవారికి వైద్యం అందించేందుకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికి ఎల్‌వోసిలు అందించి బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుం బాలకు ఎల్‌వోసిలతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం కేద్రంలో ఆర్‌డివో కార్యాలయం, కార్మికులకు ఇఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేయించడం జరిగిందన్నారు. దీంతో రాజకీయాలకు అతీతంగా అంకిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉద్యోగాలకు వెళ్లే అభ్య ర్థులకు ఉచితంగా అనేక శిక్షణా తరగతులను అనేక సామాజిక సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.